వరసిద్ధునికి టాటా టెంపో వితరణ

ప్రజాశక్తి- ఐరాల

మండలంలోని కాణిపాకం శ్రీ వరిసిద్ధి వినాయ దేవస్థానానికి కూరగాయలు సరఫరా చేయడానికి రూ.13లక్షలు విలుగల టాటా టెంపోను ములభాగుల్ తాలూకా ఎన్.వడ్డిపల్లి గ్రామస్తులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం మార్కెట్ కమిటి అధ్యక్షులు టివిఎస్ వెంకట రమణప్ప మాట్లాడుతూ గతంలో తిరుమల వేంకటేశ్వరస్వామికి కూడా ఇదేవిధంగా కూరగాయలు సరఫరా చేయడానికి వాహనాన్ని వితరణగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేష్‌కు వాహనాన్ని అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పిటిఆర్ రాజన్న, కమిటీ నిర్దేశకులు సత్యన్న, కార్యదర్శి కెఎస్‌పి ప్రభాకర్, ఎస్‌ఎల్‌వి శీనప్ప, మండి మాలిక్ పాల్గొన్నారు.

64 సర్క్యులర్‌ను రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట వీఓఏల ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

వీఓఏలకు ప్రమాదకరమైన సర్క్యులర్ 64ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా జరిగింది. ధర్నాను ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఓఏలకు మూడు సంవత్సరాల కాలపరిమితి పెడుతూ సర్క్యులర్ 64 తీసుకురావడం దుర్మార్గమని, వెంటనే రద్దు చేయాలని గత ఐదు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. గత నెల చలో విజయవాడలో 36 గంటల పాటు ధర్నా కార్యక్రమం సందర్భంగా సెర్ప్ అధికారులు యూనియన్ నాయకులతో చర్చలు జరుపుతూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ సమస్యలు పరిష్కారం చేయకుండానే అధికారులు ఇతర డిపార్ట్మెంట్లకు వెళ్లిపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా చిత్తూరు కలెక్టరేట్ వద్ద వీవోఏలకు ప్రమాదకరమైన 64 సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని, జెండర్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీను రాజశేఖర్, నాగరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధర్నాలో వీవోఏల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి గిరిజ, నాయకులు మంగమ్మ, శేషాద్రి, మునస్వామి, కళావతి, రేఖ, రామ, సుబ్బారెడ్డి, పెద్ద సంఖ్యలో వీవోఏలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఓఏలు

ఉపాధి కోల్పోతున్న విద్యుత్ హమాలీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లా కేంద్రంలోని విద్యుత్ పరికరాలు సరఫరా చేసే ఎస్‌పిడిసిఎల్ జిల్లా సోర్టుల్లో దాదాపు 30 సంవత్సరాలుగా విద్యుత్ హమాలీలు పనిచేస్తున్నారు. ఎస్‌పిడిసిఎల్ జిల్లా స్టోర్సుకు వచ్చే విద్యుత్ పరికరాలను లోడింగ్, అన్‌లోడింగ్ చేయడం ద్వారా ప్రభుత్వం ఇచ్చే కూలి డబ్బులే జీవనాధారంగా వీరు జీవిస్తున్నారు. జిల్లా స్టోర్స్‌కు వచ్చే విద్యుత్ పరికరాలను జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సరఫరా అవుతుంటాయి. అయితే ప్రస్తుతం జిల్లా స్టోర్స్‌కు వస్తున్న 25 కేవి ట్రాన్స్‌ఫార్మర్లను ఆపేశారు. ఏ కారణంతో ఆపేశారన్న విషయం ఇక్కడి కూలీలకు తెలీక సతమవుతున్నారు. విద్యుత్‌శాఖ అధికార్లను అడిగితే సమాధానం లేదు. ఫిబ్రవరి నుండీ ఉన్నట్లుండి 25 కె.వి ట్రాన్స్‌ఫార్మర్లు ఆపివేయడంతో లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికుల రోజువారి కూలి తగ్గిపోతోంది. జిల్లా స్టోర్సుకు సరఫరా అవుతున్న 25 కె.వి విద్యుత్ టాన్స్‌ఫార్మర్లు సదుం, మొలకలచెరువు, పుత్తూరుకు పంపుతున్నారు. జిల్లా కేంద్రం నుండీ సరఫరా చేస్తున్న వీటిని ఎందుకు మార్చేరో..... అంతుపట్టని ప్రశ్నగా ఉంది. జిల్లా విద్యుత్ స్టోర్సులో పనిచేస్తున్న విద్యుత్ హమాలీలు 25.కెవి ట్రాన్స్‌ఫార్మర్లు ఇక్కడికి సరఫరా చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించడంతో నెలవారీ కూలి తగ్గిపోతంది. వీరి కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. గతంలో మాదిరిగా తిరిగీ 25.కెవి ట్రాన్స్‌ఫార్మర్లు జిల్లా కేంద్రాంలోని ఎస్‌పిడిసిఎల్ స్టోర్సుకు చేర్చి అక్కడి నుండీ ఇతర ప్రాంతాలకు తరలించాలిని విద్యుత్ హమాలీలు కోరుతున్నారు.

కూలీల కడుపు కొడుతున్నారు

- ఎం.ఆరోగ్యదాస్, ఎస్‌పిడిసిఎల్ విద్యుత్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

30 సంవత్సరాలుగా ఎస్‌పిడిసిఎల్ స్టోర్సును నమ్ముకొని వందల మంది కూలీలు పనిచేస్తున్నారు. వచ్చే కూలీ డబ్బు తక్కువైనా కుటుంబ పోషణ కోసం పనిచేస్తున్నారు. ఫిబ్రవరి రెండో తేదీ నుండీ 25 కె.వి ట్రాన్స్‌ఫార్మర్లు జిల్లా సోర్సుకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. గతంలో లాగా 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్లు జిల్లా ఎస్‌పిడిసిఎల్ స్టోర్సు నుంచే ఇతర ప్రాంతాలకు తరలించాలి. హమాలీలకు అన్యాయం చేయాలని చేస్తే పోరాటం చేయాల్సి ఉంటుంది.

స్పందన కు 327 అర్జీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ బి.పుల్లయ్య పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ బి.పుల్లయ్య అర్జీలను స్వీకరించారు. స్పందనకు మొత్తంగా 327 అర్జీలు రాగా ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 279, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ 3, పోలీసు శాఖ 4, విద్యాశాఖ 2 , డిఆర్‌డిఏ 11, ఎల్‌డిఎం 1, విద్యుత్ శాఖ 2, ఏపిఐఐసి 2, మున్సిపల్ పలమనేరు 2, ఆరోగ్యశ్రీ 1, ఇడిఎస్‌సి కార్పొరేషన్ 1, జిల్లా రిజిస్టర్ 1, ఎస్‌సి ఇరిగేషన్ 1, విభిన్న ప్రతిభావంతుల శాఖ 1, జిల్లా పౌరసరఫరాలశాఖ 14, హౌసింగ్ శాఖ 2 అర్జీలు అందాయని డిఆర్ఓ తెలిపారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

వినతులను సకాలంలో పరిష్కరించండి

కమిషనర్ డా. జె అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో అందే వినతలను సకాలంలో పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినుతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి, వేగంగా నివేదిక సమర్పించాలన్నారు. స్పందన కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ 2 , ప్రజారోగ్య విభాగం 1 , టౌన్ ప్లానింగ్ 2 చొప్పున మొత్తం 5 వినతులు అందాయి. ఈకార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఆర్వో గోపాలకష్ణ వర్మ, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పిఎఫ్ నగదు అందజేత

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగర పాలక సంస్థ ఉద్యోగులకు సంబంధించి భవిష్యనిధి (పీఎఫ్) సొమ్మును సంబంధిత ఉద్యోగులకు సోమవారం అందించారు. నగరపాలక కార్యాలయంలో మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్‌లు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు, మతిచెందిన ఉద్యోగులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులకు పీఎఫ్ నిధులకు సంబంధించిన డీడీలను అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ నిధులను సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా పురోభివద్ధి సాధించాలని కోరారు. నగరపాలక సంస్థకు సంబంధించి ఉద్యోగుల పీఎఫ్ నిధులు యాక్సిస్ బ్యాంకులో ఏడాదిగా ఉండిపోయాయి. ఈవిషయమై కమిషనర్ అరుణ ప్రత్యేక చొరవ తీసుకొని బ్యాంకు అధికారులతో మాట్లాడి 297మందికి సంబంధించి రూ.1.72కోట్ల నిధులను వెనక్కి రప్పించారని తెలిపారు. అనంతరం ఈ నిధులను ఉద్యోగుల నూతన ఖాతాల్లోకి జమ చేయించారు. వీరిలో 192 మంది పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు, మతి చెందిన వారికి సంబంధించి వారి కుటుంబ సభ్యులకు పిఎఫ్ నిధులను డీడీ రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షర్మిల ప్యారీ, ఎంఈ గోమతి, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ విభాగం కోదండన్ పాల్గొన్నారు.

భవిష్య నిధి నగదు అందజేస్తున్న నగర మేయర్, కమిషనర్

జగనన్న కార్పెంటర్స్ ఎస్టేట్ ప్రారంభం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న కార్పెంటర్స్ ఎస్టేట్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా చిత్తూరు –తిరుపతి బైపాస్ రోడ్‌లో కార్పెంటర్లకు మూడు ఎకరాలలో కేటాయించిన జగనన్న కార్పెంటర్స్ ఎస్టేట్‌కు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పెంటర్లకు కేటాయించిన ఈ స్థలంలో వర్క్‌షాపులు ఏర్పాటు చేసుకొని అభివద్ధి చెందాలని ఈ ఎస్టేట్‌లో సౌకర్యాల ఏర్పాట్లుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్ రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర పాలఏకిరీ కార్పొరేషన్ ఛైర్మన్ కుమారరాజా, రాష్ట్ర ఆర్టీసీ మాజీ వైస్‌ఛైర్మన్ విజయానంద రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ ఎస్టేట్ శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదు..

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎన్నికలకు సంబంధించి నిర్వహించే సమావేశాలకు, శిక్షణా కార్యక్రమాలకు హాజరు కాని అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక జడ్పీ సమావేశం హాల్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలసి సార్వత్రిక ఎన్నికల్ 2024లో భాగంగా సెక్టోరియల్ ఆఫీసుర్లు ఎలక్షన్స్‌లో నిర్వహించవలసిన బాధ్యతలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి నిర్వహించే సమావేశాలకు, శిక్షణా కార్యక్రమాలకు హాజరు కాని అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల్లో సెక్టోరియల్ ఆఫీసుర్ల బాధ్యత చాలా ముఖ్యమైనదని, సెక్టోరియల్ అధికారుల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రూట్ మ్యాప్‌ను, పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలను పరిశీలించి పోలింగ్ కేంద్రాల్లో ఇంకా ఏమైనా సౌకర్యాలు లేకుంటే వాటికి సంబంధించిన పనులను చేయించాలన్నారు. సర్వ శిక్ష అభియాన్ నుండి ఎంఈవోలు నిధులు ఇవ్వడం జరుగుతుందని, పంచాయతీరాజ్ శాఖ ద్వారా పనులు పూర్తి చేయాలన్నారు. సెక్టోరియల్ ఆఫీసుర్లు మళ్లీ ఒకసారి వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించి నివేదికను సంబంధిత ఆర్ఓకు పంపించాలన్నారు. అనంతరం ఈవీఎంలు ఎలక్షన్ రోజు ఎలా ఉపయోగించాలన్న దానిపై ప్రాక్టికల్‌గా శిక్షణ ఇవ్వడం జరిగింది. పోలింగ్ రోజున ఈవీఎంలు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని రెట్టిపై చేసే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలక్షన్ ముందు రోజు నియోజకవర్గాల కేంద్రాల నుండి ఈవీఎంలతోపాటు ప్రతి పోలింగ్ కేంద్రానికి 6మందిని సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వారు ముందు రోజు సాయంత్రం ఐదు గంటలకల్లా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ ఏజెంట్లు సమక్షంలో మాక్ పోలింగ్ ఉదయం 5:30 నుండి 6.30 గంటల వరకు మాక్‌పోల్ నిర్వహించాలన్నారు. మాక్ పోల్ అయిన తర్వాత 7 గంటలకల్లా ఈవియంలను సిద్ధంగా ఉండే విధంగా పిఓలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసుర్లు, ఆర్ఓలు, ఏఈఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



కాణిపాకంలో పలు శంకుస్థాపనలు చేసిన మంత్రి

కాణిపాకంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాణిపాకం స్వయంభు వరసిద్ది వినాయక స్వామివారి ఆలయంలో సోమవారం రాష్ట్ర ఉనముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు రూ.59 కోట్లతో పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈకార్యక్రమంలో మంత్రులతో పాటు చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్ పాల్గొన్నారు. ఆలయం వద్ద రూ.4.86కోట్లతో స్వామివారి లడ్డు పోటు రెండు, మూడు అంతస్తులు భవనాలను, రూ.12.12కోట్లతో వినాయకసదన్ రెండు, మూడు అంతస్తుల భవనాన్ని, రూ.5కోట్లతో 750 మీటర్ల పొడవు నిర్మించిన నూరు అడుగుల రోడ్డను, రూ.30లక్షలతో గోశాల కాంపౌండ్ వాల్‌ను, రూ.32లక్షలతో చెత్త నుంచి సంపద తయారు చేసేందుకు బందావనం నిర్మాణంను మంత్రులు ప్రారంభించారు. రూ.1.10కోట్లతో శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంకు, రూ.24 కోట్లతో నిర్మించనున్న శ్రీ గణేష్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి, రూ.3.50 కోట్లతో నిర్మించనున్న నిత్యాన్నదాన ప్రసాద భవనానికి, రూ.1.10 కోట్లతో నిర్మించనున్న నదీ స్నానపు ఘట్టాలకు, రూ.3.30 కోట్లతో దాతల సహకారంతో నిర్మించనున్న విఐపి అతిథి గృహానికి, స్వామివారి ఆలయ సమీపము వద్ద రూ.25 లక్షలతో నిర్మించనున్న నూరు అడుగుల రోడ్డు నిర్మాణానికి, ఎన్‌హెచ్–140 జాతీయ రహదారి వద్ద రూ.3.25 కోట్లతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్, అభివద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి, జెడ్పి వైస్‌ఛైర్మన్ ధనుంజయ రెడ్డి, రాష్ట్ర పాలఏకిరీ కార్పొరేషన్ ఛైర్మన్ కుమారరాజా, జెడ్‌పి సీఈఓ గ్లోరియా, కాణిపాకం పాలకమండలి ఛైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లింపు

ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లింపులో భాగంగా సోమవారం కాణిపాకంలో మొత్తం 1021 మంది రైతులకు రూ.1.18కోట్లు పంపిణీ చేసిన రాష్ట్ర అటవీ విద్యుత్, పర్యావరణ శాస్త్రసాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత అక్టోబర్ నుండి మొత్తం 1,304 ఎకరాల్లో పంట నష్టం బాధితులకు మెగా చెక్ అందించారు. గత ఏడాది అక్టోబర్ నుండి పంట నష్టపోయిన రైతులకు పూర్తిగా పరిహారం చెల్లించిన అటవీశాఖ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప, జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్, డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఏనుగుల కట్టడికి ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన అటవీశాఖ మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి వివరించారు.


రైతులకు పరిహారం అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఆదాయం పెంచేలా ప్రణాళికలు

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్‌పర్సన్ రత్నకుమారి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

అర్బన్ స్థానిక సంస్థలైన నగర పంచాయతీ, పుర, నగరపాలక సంస్థల ఆదాయం పెంచే మార్గాలపై తగిన ప్రణాళికలు తయారు చేయడానికి అవసరమైన సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్పర్సన్ డాక్టర్ ఎస్.రత్నకుమారి చెప్పారు. సోమవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జిల్లాలోని నగరపాలక సంస్థ, పురపాలక సంఘాలు, నగర పంచాయతీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కె.కపారావు, ఎంవిఎన్ పద్మారావు, నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫైనాన్స్ కమిషన్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ అర్బన్ లోకల్ బాడీస్‌లో ఆదాయ మార్గాలు ఎలా ఉన్నాయి.. వాస్తవంగా ఎంత ఆదాయం రావాలి.. ప్రస్తుతం ఎంత శాతం వస్తుంది.. లోటు ఎంత.. మరింత ఆదాయం వచ్చేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లో మెరుగైన నీటిసరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఏలాంటి చర్యలు చేపట్టాలి.. ఇందుకు అవసరమైన నిధులలభ్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గ్రాంట్ల పరిస్థితిపై సమీక్షించారు. అర్బన్ స్థానిక సంస్థలకు అదనపు ఆదాయాన్ని అందించేలా వాలంటరీ డొనేషన్స్, కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామాలు ద్వారా ప్రాజెక్టులు చేపట్టే అంశాలపై చర్చించారు. అర్బన్ స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసే దిశగా ఏలాంటి చర్యలు తీసుకోవాలని అంశాలపై ఫైనాన్స్ కమిషన్ దష్టిసారిస్తోందని చైర్ పర్సన్ వివరించారు. సమావేశంలో పలమనేరు, నగరి పురపాలక కమిషనర్లు రమణారెడ్డి, మంజునాథ్, ఎంఈ గోమతి, ఏసిపీ రామకష్ణుడు, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, వివిధ విభాగాల అధికారులు, కుప్పం పురపాలక అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్‌పర్సన్ రత్నకుమారి

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి

డిఆర్‌డిఏ పీడీ

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పిడి తులసి

ప్రజాశక్తి- చిత్తూరు: ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిత్తూరు డిఆర్‌డిఏ పిడి తులసి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ వ్యవసాయంలో క్రిమిసంహారక మందులు వినియోగం ఎక్కువైన నేపథ్యంలో సకల జీవరాసుల మనుగడ ప్రశ్నాతంగా మారే పరిస్థితులు నెలకున్నాయన్నారు. నేడు ప్రపంచ దేశాలు ఈ విషయాన్ని గుర్తించి సహజ సిద్ధమైన పంటల ఉత్పత్తుల పట్ల మక్కువ చెబుతున్నాయన్నారు. ఈ వ్యవసాయ విధానం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించవచ్చున్నారు. నేడు వాతావరణ మార్పులు కారణంగా వ్యవసాయ రంగం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. ఈ పరిస్థితులను అధికమించాలంటే విధిగా ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగుచేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను పొందవచ్చున్నారు. అలాగే ఈ తరహా పంట ఉత్పత్తులకు ప్రస్తుతం సమాజంలో మంచి డిమాండ్ ఉందని, దీంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. ప్రధానంగా కృషి సఖిలు ఈ శిక్షణ సద్వినియోగం చేసుకొని పకతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. రైతు సాధికార సంస్థ డిపిఎం వాసు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయపరంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సులభంగా తక్కువ ఖర్చుతో మెరుగైన జీవనోపాదులను పొందవచ్చు అన్నారు.ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఉన్న ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున కృషి సఖిలను ఎంపిక చేసి వారికి ఐదురోజులు పాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రెండు రోజులు శిక్షణ తరగతులు మూడురోజులు పాటు క్షేత్రస్థాయి పర్యటనలో ఉంటాయన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, ఏపీఎం మధు, సూరి, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి: పిడి

ప్రజాశక్తి- చిత్తూరు: ఓటు హక్కు కలిగిన వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఆర్‌డిఏ పిడి తులసి తెలిపారు. సోమవారం జిల్లా సమైక్య ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై చైతన్య ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని అత్యధిక శాతం ఓటు వినియోగం జరిగేటట్లు సంఘ సభ్యుల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలస వెళ్లిన వ్యక్తులు కూడా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. డిపిఎంలు వెంకటేష్, రవి పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా

ముందస్తు చర్యలు : మేయర్

తాగునీటి సమస్యపై మాట్లాడుతున్న మేయర్ అముద

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగర పాలక సంస్థ పరిధిలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ ఎస్.అముద అధికారులను ఆదేశించారు. నగరంలో తాగునీటి సమస్యలను ఎదుర్కోవడానికి మేయర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేస్తూ కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఉత్తర్వులు జారీ చేశారు. మేయర్ ఎస్.అముద అధ్యక్షులుగా, మెంబర్ కన్వీనర్‌గా ఎంఈ గోమతి, సభ్యులుగా డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు షర్మిలప్యారీ, జ్ఞానజగదీష్, నవీన్ కుమార్‌లను నియమించారు. ఈకమిటీ సమావేశం సోమవారం జరిగింది. మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్, ఎంఈ, కమిటీ సభ్యులు, కార్పొరేటర్ షర్మిల ప్యారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరపాలక పరిధిలో తాగునీటి సమస్య నెలకొన్న 11 వార్డుల పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త బోర్ల తవ్వకం, మెరుగైన నీటి సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని, ఎన్టీఆర్ జలాశయం నుంచి సరఫరాను పర్యవేక్షించాలని, లీకేజీ లేకుండా చూడాలని, కొండపై నివసించే వారికోసం సింథటిక్ ట్యాంకులను ఏర్పాటు చేసే అంశంపై పరిశీలించాలన్నారు. తాగునీటి సరఫరాకి సంబంధించి ఏమైనా ఇబ్బందులుంటే సత్వరం పరిష్కరించడానికి కమిటీ చర్యలు తీసుకుంటుందని మేయర్ తెలిపారు. ఈసమావేశంలో డీఈ వెంకట ప్రసాద్, ఏఈలు పాల్గొన్నారు.

పుంగనూరు అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..

- బీసీవై పార్టీ అధినేతకు వైసీపీ నేతల సవాల్

విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు రావాలని బీసీవై పార్టీ అధినేత రామచంద్రాయాదవ్‌కు వైసీపీ నాయకులు సవాల్ విసిరారు. నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు, ఎంత విస్తీర్ణం ఉందన్న విషమైనా తెలుసా అని సూటిగా ప్రశ్నించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవులు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదివారం రామచంద్రాయాదవ్ ధర్మపోరాట సభలో ఆరోపణలు చేశారని, పెద్దిరెడ్డిపై మాట్లాడేప్పుడు స్థాయి తెలుసు కోవాలని మండిపడ్డారు. ప్రాథి మిక సమాచారం లేకుండా ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. సమా వేశంలో నాయకులు అమర్నాథ్‌రెడ్డి, నాగరాజు రెడ్డి, చెంగారెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

ఎన్నికల సంగ్రామానికి సన్నద్ధంకండి: మురళీమోహన్

ప్రజాశక్తి-యాదమరి: ఎన్నికల సంగ్రామానికి సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు టీడీపీ పూతలపట్టు ఇన్‌ఛార్జ్ డాక్టర్ మురళీమోహన్ అన్నారు. సోమవారం యాదమరిలో నిర్వహించిన పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి మరింత దూకుడుగా పనిచేస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించాలన్నారు. టీడీపీ ప్రకటించిన మిని మ్యానిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

శంఖారావం సభ స్థలి పరిశీలన

త్వరలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యాదమరిలో శంఖారావం సభ నిర్వహించనున్నట్లు మురళీమోహన్ తెలిపారు. ఆ మేరకు సోమవారం సభా స్థలాన్ని పరిశీలించారు. సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోదండయాదవ్, మురాజీయాదవ్, జయప్రకాష్‌నాయుడు, దిలీప్‌నాయుడు, వెంకటేష్ రబ్బీ, సర్పంచ్ రబ్బీ తదితరులు పాల్గొన్నారు.

సభా స్థలాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

'జయహో బీసీ'కి తరలిన నాయకులు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: విజయవాడలో మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో జరగనున్న జయహో బీసీ కార్యక్రమానికి జీడీ నెల్లూరు నుంచి నాయకులు తరలి వెళ్లారు. సోమవారం స్థానిక బస్టాండు కూడలిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. నియోజకవర్గ పరిధి నుంచి 60వాహనాల్లో వెళుతున్నట్లు టీడీపీ నేత కోదండయాదవ్ తెలిపారు. నాయకులు శ్రీధర్‌యాదవ్, కృష్ణమనాయుడు, జ్యోతియాదవ్, మునిరాజుయాదవ్, జయచంద్ర, వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు అభ్యర్థిని

ఇంకా ప్రకటించలేదు: పార్థసారథిరెడ్డి

ప్రజాశక్తి-పలమనేరు: కాంగ్రెస్ పార్టీ పలమనేరు అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదని ఆ పార్టీ నేత పార్థసారథిరెడ్డి అన్నారు. సోమవారం పలమనేరులో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమవుతుందన్నారు.

జోరుగా ఎడ్ల పరుగు పందెం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని తుంబకుప్పంలో సోమవారం ఎడ్ల పరుగు పందెం అత్యంత వైభవంగా జరిగి ంది. గెలుపొందిన 40మంది విజేతలకు బహుమతులు ప్రదా నం చేశారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోగిలేరు సర్పంచ్ రమేష్‌బాబు అన్నారు. సోమ వారం కోగిలేరు ఆర్‌బీకేలో రబీ సీజన్‌కు సంబంధించి పంచా యతీ పరిధిలో రైతులు పండించిన పంటలను నమోదు చేసిన వివరాలను సూచిక బోర్డులో ఏర్పాటు చేశారు. రైతులు ఆ వివ రాలకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే 7వ తేదీ లోపు తెలి యజేయాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సెరిక ల్చర్ అసిస్టెంట్ నరేష్, వలంటీర్ లోకేష్, రైతులు పాల్గొన్నారు.

సొమ్ము జమ కావడంపై హర్షం

ప్రజాశక్తి-పుంగనూరు: వైఎస్సార్ ఆసరా నిధులు ఖాతాలో జమ కావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం పుంగనూరులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు రాజా మాట్లాడుతూ సీఎం మహిళలకు వైయస్సార్ ఆసరా, విద్యా దీవెన తల్లుల ఖాతాలో జమ కావడంతో అక్క చెల్లెలు కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారన్నారు.

ఆ నియామకాల పట్ల

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి: సీపీఐ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: కుప్పం రేస్కో సంస్థలో పదవి విరమణ చేసిన స్థానంలో రెస్కో పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులను నియమించడానికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు.

కుటుంబ పోషణలో మహిళలది కీలక పాత్ర

- ఎస్వీ యూనివర్సిటీ సైకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.జి రెడ్డి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కుటుంబ పోషణలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని ఎస్వీయూ సైకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఎం కాలనీలో మహిళల విలువ కార్యక్రమం బ్లెస్సి కుటుంబ సలహా కేంద్రం ఆధ్వర్యంలో జరిగినది. ఆయన మాట్లాడుతూ ఇల్లాలు లేని ఇల్లు ఎన్ని కష్టాలు పడుతుందో అందరూ తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా అమ్మకు అన్నానికి తేడాలు లేవని అమ్మ కడుపులో దాచుకుని నవ మాసాలు మోసి బిడ్డను ప్రసవిస్తుందని అన్నం తిన్న తర్వాత కడుపు నింపి మనకు శక్తినిందిస్తుందన్నారు. కుటుంబ పోషణలో మహిళలే ఎక్కువ శాతం శ్రద్ధ చూపిస్తారని వారి విలువలను వెలకట్టలేమన్నారు. కార్యక్రమంలో బ్లెస్సి కుటుంబ సలహా కేంద్ర నిర్వాహకులు గీతావాణి, ఐసిటిఎస్ కౌన్సిలర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్తి పారదర్శకంగా సచివాలయ వ్యవస్థ: ఎంపీ

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెద్దపంజాణి: పూర్తి పారదర్శకంగా సచివాలయ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. సోమవారం మండలంలో జరిగిన పలు అభివృద్ధి పనులు, సచివాలయ భవనాలను వారు ప్రారంభించారు. అనంతరం భద్రాచలం, పెద్దకాపల్లిలో పలువురు టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, కన్వీనర్ బాగారెడ్డి, సర్పంచ్‌లు మురళి, రవికుమార్, చంద్రమోహన్, స్వర్ణమ్మ, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సిఐ

టూ టౌన్ సీఐ, ఎస్ఐలను అభినందిస్తున్న విజయం విద్యాసంస్థల అధ్యాపకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సైబర్ నేరాలపై సోమవారం స్థానిక విజయం కళాశాలలో చిత్తూరు టూటౌన్ సిఐ విశ్వనాథ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సోషల్ మీడియా విస్తరిస్తున్న తరుణంలో ఆన్‌లైన్ పేరిట సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఫోన్ నెంబర్లు, ఫోటోలు వీడియోలు పంపరాదని సూచించారు. అలాగే వివిధ రకాల ఆన్లైన్ బిజినెస్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా మోసపోతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై షేక్‌వలి, విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవం..పంచమూర్తుల పురవిహారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి ధ్వజారోహణం పురస్కరించుకుని సోమవారం ఉదయం పంచమూర్తులు పురవిహారం వైభవంగా జరిగింది. ఆలయంలోని అలంకార మండపం వద్ద పరమేశ్వరుడు, గంగాభవానీ, పార్వతీదేవి ఉత్సవమూర్తులను దివ్యాభరణాలతో అలంకరించారు. పార్వతీ పరమేశ్వరులు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. ఇక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, వినాయకుడు, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప ఉత్సవమూర్తులను కూడా విశేషంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పంచమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరులు వెండి అంబారీపై... వినాయకుడు మూషిక వాహనం, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరుడు చప్పరాలపై అధిష్టించి పురవిహారానికి బయలుదేరారు. ఈ ఊరేగింపు రాజగోపురం గుండా సాగి మాడవీధుల్లోకి ప్రవేశించింది. పంచమూర్తుల పురవిహారం సందర్భంగా పురవీధుల్లో వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధాకారి ఎస్వీ నాగేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, ఆలయ అసిస్టెంటు కమిషనరు మల్లిఖార్జున ప్రసాద్, డిప్యూటీ ఈవో ఏకాంబరం, ఏఈవో ధనపాల్, ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్, సుదర్శన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన మంగళవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరుడు భూత వాహనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు శుక వాహనం పైనా పురవిహారం చేయనున్నారు. మంగళవారం రెండవ తిరునాళ్లు, భూతరాత్రి నిర్వహిస్తారు.

శివయ్య సేవలో మంత్రి నారాయణస్వామి

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. నారాయణస్వామి మొదట ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ ట్యాంకు ఉండాలే..! హమ్మయ్య ఉందిలే

ముళ్ల పొదలు తొలగిస్తున్న స్థానికులు

శుభ్రం చేయించాక వాటర్ ట్యాంకు

- ఎట్టకేలకు ట్యాంకు శుభ్రం చేయించిన సర్పంచ్
- ప్రభుత్వం నిధులివ్వాలని డిమాండ్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: అయ్యో ఇక్కడ ట్యాంక్ ఉండాలే.. తమ్ముడూ జాగ్రత్తగా వెతుకు ఇక్కడే ఉండి తీరాలి. హా హమ్మయ్య ఉందిలే.. ఇక ఆ ముల్ల పొదలు తొలగించు. శుభ్రం చేయిద్దాం.. ప్రభుత్వ నిధుల కోసం ఎదరు చూస్తే ప్రజల గొంతుల్లో తడి ఆరిపోక తప్పదు. ఇవీ ఆ గ్రామంలో ట్యాంకు శుభ్రం చేయించడం కోసం ఆ గ్రామస్తులు పడ్డ ఇబ్బందులు. ఎట్టకేలకు గ్రామ సర్పంచ్ స్పందించి ఆ ఊరి ట్యాంకును శుభ్రం చేయించాడు. నిర్వహణ లేక ట్యాంకు చుట్టూ పూర్తిగా ముళ్ల పొదలు అలుముకున్నాయి. విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా అంతకు ముందే విషయం అధికారుల దృష్టిలోనూ ఉంది. ఎంతకీ పట్టించుకోకపోవడంతో స్థానిక సర్పంచ్ కోదండరెడ్డిపై ఆ పల్లె వాసులు ఒత్తిడి తెచ్చారు. స్పందించిన ఆయన ట్యాంకు పరిసరాలను శుభ్రం చేయించి ట్యాంకును క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సొంత నిధులతో ప్రజల కనీస అవసరాలు తీరుస్తున్నామని, ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వేసవి సమీపిస్తున్న వేళ తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. కాగా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి నీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కాగా కంభంపల్లి పంచాయతీ పరిధిలోని దాసరపల్లి గ్రామంలో రెండు ట్యాంకులను శుభ్రం చేయించినట్లు వెల్లడించారు.

వేలం పాటలో

రూ.35వేలు ఆదాయం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పొదల కుంటపల్లి పంచాయతీ దళవాయి చెరువుకు సంబంధించి వేలంపాటను సోమవారం అధికారులు నిర్వహించారు. కాగా వేలం పాట ద్వారా పంచాయతీకి రూ.35, 500లు ఆదాయం వచ్చినట్లు ఈవోఆర్డీ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి జయశంకర్ వెల్లడించారు.

ఆసుపత్రి తనిఖీ

ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న డాక్టర్ దేవసాగర్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని తూ గుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం స్టేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత వెంకటాపురం గ్రామంలో పల్స్ పోలియో ఇంటి ంటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసి రికార్డుల తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, డాక్టర్ దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు ఎమ్మెల్యేని కలిసిన జనసేన నేతలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును గంగాధరనెల్లూరుకు చెందిన పలువురు జనసేన నేతలు కలిశారు. సోమవారం ఆయన నివాసం చేరుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌రెడ్డి, నాయకులు రషీద్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన నాయకులు

బ్యాంకు సేవలపై అవగాహన అవసరం

అవగాహన కల్పిస్తున్న కళాబృందం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బ్యాంకు సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం పి. జయరాం అలియాస్ పి.శివకుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని గుండ్లకట్టమంచి, సంక్రాంతి పల్లిలో భారతీయ స్టేట్ బ్యాంకు, నా బార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాకారులు మ్యాజిక్ షో ప్రదర్శించారు. సైబర్ నేరాలు, బ్యాంకు పథకాలు, బీమా తదితర అంశాలపై ప్రజలకు వివరించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

- అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా

ప్రజాశక్తి-పలమనేరు: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ షా అన్నారు. మండలంలోని జగమర్ల గ్రామంలో సోమవారం చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం అన్నారు. ప్రోత్సహించిన వారిపై కూడా శిక్ష పడుతుందన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రంగనాథ్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసమే స్వచ్ఛంద సేవకులు..

- అపోలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్

ప్రజాశక్తి-చిత్తూరు: సమాజ శ్రేయస్సు కోసమే ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అపోలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సనాజ్ తెలిపారు. సోమవారం వరిగపల్లి గ్రామంలో అపోలో యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరం సమాజ శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సేవకులను ఏకం చేసింది. గ్రామీణ ప్రాంతాల నేపథ్యంలో, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, నైపుణ్యం పెంపొందించే వర్క్‌షాప్‌లతో కూడిన ఈ శిబిరం బహుముఖ చొరవగా ఆవిష్కృతమైంది. అపోలో యూనివర్శిటీ నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ క్యాంపస్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ జాకీర్, డాక్టర్ షానాజ్, డాక్టర్ తిరుపాల్ సహాయంతో జయప్రకాష్‌రెడ్డి (కార్పొరేటర్) యొక్క ఉదార మద్దతుతో స్థానిక కమ్యూనిటీతో చురుకుగా నిమగ్నమయ్యారు. సంబంధం పెంపొందించడం, గ్రామ అభివృద్ధికి అర్థవంతంగా సహకరించారు. శిబిరం యొక్క ప్రభావం దాని తాత్కాలిక సరిహద్దులను దాటి ప్రతిధ్వనించింది. సంపూర్ణ వృద్ధిని పెంపొందించడంలో విద్యా సంస్థలు, స్థానిక సంఘాల మధ్య సహకార ప్రయత్నాల శక్తిని ఉదాహరణగా చూపింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి పుష్ప పల్లకి



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వికోట: మండలంలోని వికోటలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి పుష్ప పల్లకి సేవ సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు దంపతులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సర్వాంగ సుందరంగా ఆలంకరించిన పుష్ప పల్లకిపై స్వామివారిని ఉంచి పట్టణంలో ఊరేగించారు. ఆలయ ధర్మకర్త నాగ రాజేంద్ర ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ళు వేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా అలరించాయి. మండల పరిధిలోని అన్ని పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు.

సమావేశ మందిరానికి భూమిపూజ

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: ప్రతి అభివృద్ధి ప్రజల సౌకర్యార్థమే చేస్తున్నామని మంత్రి రోజా అన్నారు. సోమవారం మండలంలోని కృష్ణాపురం ఎస్టీ కాలనీలో రూ.23లక్షల నిధులతో నిర్మించనున్న జగనన్న సమావేశ మందిరానికి ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలనే చేయలక చేతులెత్తేస్తే ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు మరిన్ని సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ గోవిందమ్మ, సర్పంచ్ మోహన్, నాయకులు మధు, మహేష్, నాగరాజు, రాందాసు, సుందరం, బాలాజి, మధు తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: చీలపల్లి సమీపంలోని సీ.ఎం.సి ఆసుపత్రి కోసం భూములు ఇచ్చి నష్టపోయిన దళిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట సిపిఐ, డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏపీ దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు తక్షణ న్యాయం చేయాలని డామాండ్ చేశారు.

గోతిలో పడి వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: సెప్టిక్ ట్యాంకు కోసం తవ్విన గోతిలో ఓ వృద్ధుడు పడి తీవ్రగాయాలైన సంఘటన సోమవారం మండలంలోని సికె పురం గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. సీకే పురంకి చెందిన కృష్ణమనాయుడు(60) ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంకు గోతిలో పడ్డాడు. స్థానికులు హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అవసరం కావడంతో చిత్తూరు ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: చెరుకు రవాణా చేసే ఎద్దుల బండిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఆర్ పురం మండలంలోని చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారి సి.కె.పురం గ్రామం వద్ద ఈ ఘటన చోటు చేసుకున్నది. పోలీసులు కథనం మేరకు.. ఆదివారం రాత్రి వెదురుకుప్పం మండలం తాళ్లబైలు గ్రామానికి చెందిన కేశవరెడ్డి(35) అతని స్నేహితుడు హరి పూతలపట్టు వద్ద వేము కాలేజీలో టెట్ పరీక్షలకు హాజరై తిరుగు ప్రయాణమైయ్యారు. మండలంలోని సి.కే.పురం వద్దకు చేరుకోగానే చెరుకు రవాణా చేసే ఎద్దులు బండి ఢీకొట్టడంతో కేశవరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. ఇతను నగిరిలోని సూర్య డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఆ స్థలంలో టెలికం కేబుల్ గోతులు తవ్వడం ద్వారా ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. తీవ్ర గాయలతో ఉన్న హరిని 108 ద్వారా చిత్తూరు ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల మేరకు ఎస్ఐ రాజకుల్లాయప్ప కేసు దర్యాప్తు చేస్తున్నారు.